# శ్రీ తోట పాంచజన్యం

శ్రీ తోట పాంచజన్యం 1982 వ సంవత్సరం సెప్టెంబరు 8 వ తేదీన శాసన పరిషత్తు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై 1983 వ సంవత్సరం ఆగస్టు 8 వ తేదీ వరకు ఆ పదవిలో కొనసాగారు.

శ్రీ తోట పాంచజన్యం గుంటూరు జిల్లాలో మధ్యతరగతి రైతు కుటుంబంలో 1933 వ సంవత్సరంలో జన్మించారు. గుంటూరు ఎ.సి. కళాశాల నుండి డిగ్రీ పూర్తి చేసిన తరువాత ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎల్.ఎల్.ఎమ్. పట్టా పొందారు.

వీరు 1966 వ సంవత్సరం జూలై 1వ తేదీ నుండి 1972 వ సంవత్సరం జూన్ 30 వ తేదీ వరకు తిరిగి 1972 వ సంవత్సరం జూలై 1వ తేదీ నుండి 1978 వ సంవత్సరం జూన్ 30 వ తేదీ వరకు హైదరాబాదు పట్టభద్రుల నియోజకవర్గం నుండి, 1978 వ సంవత్సరం జూలై 1 వ తేదీ నుండి 1983 వ సంవత్సరం ఆగస్టు 8 వ తేదీ వరకు శాసనసభ నియోజకవర్గం నుండి శాసన పరిషత్తు సభ్యులుగా ఉన్నారు.

శ్రీ పాంచజన్యం 1974-75 సంవత్సరాల మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు విప్‌గా మరియు 1979 వ సంవత్సరం జూన్ నుండి 1980 వ సంవత్సరం ఫిబ్రవరి వరకు ప్రతిపక్షనేతగా పనిచేసారు.

వీరు 1967 వ సంవత్సరంలో తాత్కాలిక నియమావళి సమితి, 1976-77, 1977-78 సంవత్సరాల మధ్యకాలంలో గ్రంథాలయ సమితి సభ్యులుగా, 1980-81 సంవత్సరాల మధ్యకాలంలో ప్రభుత్వ హామీల సమితి అధ్యక్షులుగా, 1981-82 సంవత్సరాల మధ్యకాలంలో ప్రభుత్వ లెక్కల సమితి సభ్యులుగా పనిచేసారు.

వీరు 1976 ఆంధ్రప్రదేశ్ విద్యా బిల్లు, 1981 ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉపలోకాయుక్త బిల్లు, 1982 ఆంధ్రప్రదేశ్ పురపాలకసంఘాల (సవరణ) బిల్లులపై ఏర్పాటు చేసిన సంయుక్త విశిష్ఠ సమితి సభ్యులుగా పనిచేసారు.

శ్రీ పాంచజన్యం న్యూ ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ అతిథి గృహం పనితీరుపై ఏర్పాటు చేసిన శాసన మండలి సభాసంఘంలో సభ్యులుగా పనిచేసారు.

శ్రీ పాంచజన్యం 1983 వ సంవత్సరం ఆగస్టు 8 వ తేదీన మరణించారు.